



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 4 మే 2025 | 12 పేజీలు


## ప్రకటనలు ప్రచారానికే...

# పరిమితమా...

### - కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన సకాలంలో జమకాని డబ్బు

### - కుటుంబ అవసరాలకు , అప్పులోల్లకు పైకం ఇవ్వలేక అన్నదాత అవస్థలు

సూర్య ముస్తాబాద్

రైతు గోస ఎంత చెప్పినా ఒడువది. వడ్లు అమ్మే దాకా ఒక గోస.. అమ్మినంక మరో గోస. సర్కార్ కు దాన్యం అమ్మి రోజులు గడుస్తున్న ఇప్పటికీ వడ్ల డబ్బులు చేతికి రాక అన్నదాత అవస్థలు పడుతున్నారు. అసలే అకాల వర్షానికి సగం వడ్లు రాలిపోయాయి. మిగిలిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే డబ్బులు చెల్లించే దిక్కులేదని, తాము పండించిన వడ్లను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మండి.. మద్దతు ధర పొందండి.... 48 గంటల్లో డబ్బు ఖాతాల్లో జమ చేస్తాం....అని అధికారులు, ప్రజా ప్రతినిధులూ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తెలిపారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం సకాలంలో ధాన్యం డబ్బు అందడం లేదని రైతులు వాపోతున్నారు.



2లో

## నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు

# పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి



ఈ నెల 4వ తేదీన ఆదివారం నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రం లోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు జగిత్యాల జిల్లా పరిధిలో 2 పరీక్షా కేంద్రాలలో 768 అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐడి ప్రూఫ్‌ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు (మిగతా 2లో)


## కాంగ్రెస్ హాట్ సీట్ కోసం

# పోటాపోటీ

- సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పెరుగుతున్న ఆశావాహులు
- నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు
- పార్టీ అధికారంలో ఉండడంతో అభ్యర్థుల మధ్య హెూరాహెూరీ
- పద్మశాలి కంచుకోటలో ఈసారి పద్మశాలీలకే ఛాన్స్?
- ఆది శ్రీనివాస్, మహేందర్ రెడ్డి ఆశీస్సులు ఎవరికో..

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ హాట్ సీట్ కోసం పోటాపోటీ కొనసాగుతోంది. త్వరలోనే పార్టీ జిల్లా మండల స్థాయి కార్యవర్గాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆశావాహులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అంటే ఎవరు ముందుకు రాని రోజుల నుంచి ప్రస్తుతం (మిగతా 2లో)



## విద్యార్థులకు నాణ్యమైన

# యూనిఫామ్ అందించాలి

సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి

2లో

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన
- నీట్ పరీక్ష ఏర్పాట్ల పరిశీలన



## మావోయిస్టులతో బేషరతుగా

# చర్చలు జరపాలి

సూర్య జమ్మికుంట

2లో

- ఆదివాసీల ప్రాణాలు కాపాడాలి
- ప్రభుత్వం శాంతియుత వాతావరణం నెలకొల్పాలి
- శాంతి చర్చల కమిటీ ప్రతినిధి జస్టిస్ చంద్రకుమార్



# మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరపాలి

## - ఆదివాసీల ప్రాణాలు కాపాడాలి - ప్రభుత్వం శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

## - శాంతి చర్చల కమిటీ ప్రతినిధి జస్టిస్ చంద్రకుమార్

**సూర్య జమ్మికుంట**

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరిపి ఏజెన్సీలో శాంతియుత వాతావరణాన్ని ఏర్పరచాలని చర్చలకు సిద్ధమైన మావోయిస్టులను వేటాడి చంపే పద్ధతిని ఆపివేయాలని జస్టిస్ చంద్రకుమార్ కోరారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంటలో జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కును ప్రభుత్వాల అసమర్థ అవినీతి విధానాల వల్ల ప్రజలు కోల్పోతున్నారని అన్నారు. గౌరవంగా స్వేచ్ఛగా జీవించే పరిస్థితి ప్రస్తుతం కనబడడం లేదన్నారు గాలి కాలుష్యం నీరు కాలుష్యం ఆహారం కల్తీ తో ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. వీటిని నియంత్రించలేక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు ప్రజలకు కావలసిన ప్రాథమిక సౌకర్యాలైన నాణ్యమైన విద్య వైద్యం ప్రభుత్వం రంగంలో




అందకపోవడంతో లక్షలాది రూపాయల ఖర్చుతో ప్రజలు ప్రైవేటు రంగాల ను ఆశ్రయించ వస్తుందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన కూడా రాజకీయ పార్టీల వైఫల్యం వల్ల ప్రజల కనీస అవసరాలు కూడా తీరడం లేదన్నారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధమనకాండను ఆపివేయాలని కోరారు నెల రోజులగా ఓవైపు మావోయిస్టులు తమ ఆయుధాలు పక్కనపెట్టి కాల్పుల విరమణ పాటిస్తూ చర్చలకు సిద్ధమని ప్రకటించిన కూడా కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం ప్రజాస్వామ్య బద్ధం కాదని అన్నారు. మావోయిస్టులు పోలీసుల మధ్య ఆదివాసులు సమిధలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు నిరంతర కాల్పుల వల్ల మావోయిస్టులు ఆదివాసులు పోలీసులు సైతం మృతి చెందుతున్నారని ప్రతి ఒక్కరికి జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని వారు జీవించే హక్కును కోల్పోరాదని అన్నారు. అందుకే ఎలాంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్య శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఇందుకు అనుగుణంగా ప్రజాస్వామ్యవాదులు ప్రజలు వివిధ పద్ధతుల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని జస్టిస్ చంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, కాంగ్రెస్, బిఆర్ఎస్, బీఎస్పీ, సిపిఎంతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హాట్ సీట్ కోసం పోటాపోటీ

(మొదటి పేజి తరువాయి)

పదుల సంఖ్యలో ఆశావాహులు అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టడంతో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. రాబోయే రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు ఉండడంతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి డిమాండ్ పెరిగిపోయింది. పార్టీలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న సీనియర్ లీడర్లు మొదలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న యువ నాయకులు సైతం అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలో అధ్యక్ష పదవిని దక్కించుకుంటే రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్న భావనతో పదవి కోసం ఆశావాహులు నానా పాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డితో పాటు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ప్రసన్నం చేసుకునేందుకు ఆశావాహులు పావులు కదుపుతున్నారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మంత్రులుగా కొనసాగుతున్న పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులు సైతం అందుకునేందుకు పట్నం బాట పడుతున్నట్టు సమాచారం.మరో మూడున్నర ఏళ్లు పార్టీ అధికారంలో ఉండడంతో పాటు మున్సిపల్ ఎలక్షన్లు కూడా జరగనుండడంతో పట్టణ అధ్యక్ష పదవి కీలకంగా మారింది. ఇప్పటికే మూడు గ్రూపులుగా ఉన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీలో తమ గ్రూపు నుండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని దక్కించుకోవడం కోసం సీనియర్ నాయకులు కూడా లాబీయింగ్ చేస్తున్నారు.

### - అధ్యక్ష పదవికి ఆశావాహులు వీరే..

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ప్రస్తుతం అధ్యక్షుడుగా కొనసాగుతున్న చొప్పదండి ప్రకాష్ మరోసారి తనకి అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని కోరుతున్నట్లు సమాచారం. అయితే గతంలో రేషన్ షాపుల కేటాయింపులతో పాటు ఇటీవల నామినేటెడ్ పదవుల కేటాయింపులు చొప్పదండి ప్రకాష్ పై ఆరోపణలు రావడంతో మరోసారి ఆయనను అధ్యక్షుడిగా కొనసాగించే అవకాశం లేనట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగుతున్న సూర దేవరాజ్ సైతం సిరిసిల్ల పట్టణ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. గతంలోని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా ప్రయత్నించిన సూర దేవరాజ్ ఈసారి తనకే పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు సమాచారం. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనె ఎల్లప్ప తోపాటు అన్నల్దాస్ భాను కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నారు. వీరే కాకుండా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కౌన్సిలర్ గా కూడా పనిచేసిన అనుభవం ఉన్న సీనియర్ నాయకుడు ఆడెపు ప్రభాకర్, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన మాజీ కౌన్సిలర్ యెల్లె లక్ష్మీనారాయణ తోపాటు పుట్టు కాంగ్రెస్ వాది, సీనియర్ నాయకుడు,దివంగత కోడం సత్యనారాయణ కుమారుడు,యువ నాయకుడు కోడం అమర్ కూడా కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం.

### - కార్మిక క్షేత్రంలో పద్మశాలిలకే ఛాన్స్..

తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద వస్త్ర పరిశ్రమ కేంద్రంగా,పద్మశాలీల కంచుకోటగా ఉన్న సిరిసిల్ల పట్టణంలో ఈసారి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి పద్మశాలి సామాజిక వర్గానికి దక్కనున్నట్లు సమాచారం.ఇతర ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్,బిజెపి లు కూడా పట్టణ అధ్యక్ష పదవిని పద్మశాలి సామాజిక వర్గానికే కేటాయిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కూడా ఈసారి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నేతకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ కీలక నేత, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అడ్డాగా పేరుపడ్డ సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే అత్యధిక సామాజిక వర్గం ఉన్న పద్మశాలిలకే అధ్యక్ష పదవిని కేటాయించాలన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీలో మంచిపట్టున్న,ఆర్థికంగా బలమైన పద్మశాలి నేతకు కాంగ్రెస్ పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

### - ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి ఆశీస్సులు ఎవరికో..

జిల్లా కేంద్రంగా ఉన్న సిరిసిల్ల పట్టణంలో ఇతర పార్టీలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్వహించి ప్రతి కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలంటే పార్టీలో అందరితో సత్సంబంధాలతో పాటు,బలమైన కేడర్, ఆర్థికపరమైన హంగులు, తప్పనిసరిగా కావాల్సిందే. ఈ నేపథ్యంలో ఒకవేళ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్లలో బలమైన సామాజిక వర్గమైన పద్మశాలీలకు అధ్యక్ష పదవిని ఇవ్వాలని నిర్ణయిస్తే జిల్లాలో కీలక నేతలైన వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆశీస్సులు ఎవరికి ఉంటాయన్నది ప్రస్తుతం పట్టణంలో నడుస్తున్న హాట్ టాపిక్. వీరిద్దరి ఆశీస్సులు ఉన్న వారే సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉండడంతో ఈ నాయకులకు ఎవరు దగ్గరి వారు, ఎవరు చెబితే వింటారు అనే కోణంలో ఆశావాహులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇద్దరు నాయకులను ప్రసన్నం చేసుకొని ఆశిస్సులు పొందడం ద్వారా పట్టణ అధ్యక్ష పదవిని కైవసం చేసుకునేందుకు శ్రమిస్తున్నారు.

# నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

# ప్రకటనలు ప్రచారానికే.. పరిమితమా...

**సూర్య,ముస్తాబాద్**

వడ్లు కాంటా పెట్టి వారాలు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో పైసలు జమ కావడం లేదు.కుటుంబ అవసరాలకు డబ్బుల్లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు.బ్యాంకు అకౌంట్లో డబ్బు జమైందా? లేదా? అని తెలుసుకునేందుకు.. తరచూ ఫోన్ మెసేజ్‌లు, ఏటీఎంలో బ్యాలెన్స్ చెక్ చేసుకుంటున్నారు.రైతులు పెట్టుబడి కోసం అప్పు చేస్తూ వడ్డీలు, చక్రవ డ్డీలు, బారు వడ్డీలు చెల్లిస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. నెలలు కావడంతో అప్పు ఇచ్చిన వ్యాపారులు డబ్బుల కోసం రైతుల ఇళ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. తమ డబ్బులు వెంటనే ఇవ్వాలని ఒత్తిడి తీసుకొ స్తున్నారు. దీంతో అమ్మిన ధాన్యానికి డబ్బులు రాకపోవడంతో అప్పులు తెచ్చిన చోట తిరిగి చెల్లించలేక అప్పులోళ్ళకు సమాధానం చెప్పలేక అన్నదాతలు అవస్థల పాలవుతున్నారు.ఇదిలా ఉంటే ప్రైవేట్‌కు ధాన్యం అమ్మిన రైతులకు మాత్రం వ్యాపారులు వెంటనే డబ్బు ముట్టజెబుతున్నారు. దీంతో కేంద్రాల కంటే ప్రైవేట్‌గా అమ్ముకోవడమే బాగుందని రైతులు

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న యూనిఫామ్ నాణ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫామ్ కుట్టు వేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్ నాణ్యంగా కుట్టాలని అన్నారు. సౌకర్యంగా ఉండాలని, డబుల్ స్టిచ్ వేయాలని సూచించారు. నిర్ణయించిన ధర కంటే రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తామని, నాణ్యతలో రాజీ పడొద్దని అన్నారు. సకాలంలో యూనిఫామ్ కుట్టుపని పూర్తి చేయాలని పేర్కొన్నారు. కుట్టు పని పూర్తి అయిన తర్వాత మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రతి యూనిఫామ్ క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కొత్తపల్లి పరిధిలోని 13 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ లు ఇక్కడ కుట్టిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఏ పిడి వేణుమాధవ్ ఉన్నారు.

### - ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన

తిమ్మాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో రూ. 5 లక్షల వ్యయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇండ్ల నిర్మాణం ద్వారా లబ్ధిదారులు రూ.5 లక్షల వ్యయంలో ఇండ్లను ఎలా నిర్మించుకోవాలో ఒక ఆలోచనకు వస్తారని అన్నారు. ఈ మోడల్ ఇంటి నిర్మాణంతో లబ్ధిదారులు ఖర్చు విషయంలో నిర్దిష్ట అంచనాకు వస్తారని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఇక్కడ ఉన్న ఖాళీ భవనాల్లో అంగన్వాడీలు, క్యాంటీన్ వంటి ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ పిడి గంగాధర్, తహసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

### - నీట్ పరీక్ష ఏర్పాట్ల పరిశీలన

ఎల్ఎండి కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో ఆదివారం జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు త్రాగునీరుతో పాటు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థుల ఐడి ప్రూఫ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని, పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల పనితీరును మరోసారి చూసుకోవాలని ఆదేశించారు. ప్రశ్న, జవాబు పత్రాల తరలింపునకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులు ఉన్నారు.

# నేడు ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి సీతక్క పర్యటన

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధర్మపురి నియోజకవర్గంలో ఈ నేల 5 న మంత్రి సీతక్క పర్యటించనున్నట్టు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం, పెగడపల్లి మండలం లో ని పలు అభివృద్ధి, భూ భారతి అమలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని తెలిపారు. జగిత్యాలలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భారాస హయాంలో ధరణితో నష్టపోయి రైతులు ఇబ్బంది పడ్డారని భూ భారతిలో సమస్యలు తొలగిపోనున్నాయని అన్నాడు.. బుగ్గారం మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి చట్టం అమలుకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు.

# ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక అయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానంచారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి నేడు కాంగ్రెస్ పార్టీలో పలువురు చేయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని గమనిస్తూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని వాళ్లు రావడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ద్వారా పేద ప్రజలకు సేవ చేయాలని పార్టీలో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉందన్నారు. నేటి నుంచి వారి యువ క్షేమాలు కాంగ్రెస్ పార్టీ చూస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరవేయాలన్నారు. బలహీన వర్గాలకు కుల గణన జరపాలని రాహుల్ గాంధీ ఇచ్చిన సూచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రాష్ట్రంలో కుల గణన చేసి దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలిచారని అన్నారు. బిసిలకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చట్టాన్ని చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద దీక్షలో కూర్చున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి క్యాబినెట్లో ఆమోదించి పజేసి దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించారని, ఇది కాంగ్రెస్ పార్టీ విజయం అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని, మొన్నటి రోజున నాగారం వెళ్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుదన్నారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా కొనుగోలుచేస్తున్నామని, మొన్నటి రోజు ఇతర పార్టీ నాయకులు రోడ్డు ఎక్కి ధర్నా చేయడం హాస్యాస్పదం అన్నారు. సిరిసిల్ల జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాసంగి మే 01 నాటికి 2021-22లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని, 2022-23లో 9 వేల 424 మెట్రిక్ టన్నులను గత ప్రభుత్వం కొనుగోలు చేస్తే, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24లో 67 వేల 520 మెట్రిప్ టన్నులు, ప్రస్తుత సంవత్సరం నిన్నటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామన్నారు. ఒక రైతుతో మాట్లాడితే గత ప్రభుత్వం రైతులను ఏ విధంగా మోసం చేశారో చెప్పారని,ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధి ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 20న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసులను శనివారం రోజున కలెక్టరేట్లో కలెక్టర్,డీఈవో,డిఎంహెచ్వో, డిపిఓ, డిడబ్ల్యూఓ లకు అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 44 చట్టాలలో 29 చట్టాలను మార్చి 4 కోడ్లుగా విభజించి,విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుకూలంగా మార్చుతున్నారని,కార్మికులను బానిసలుగా చేస్తూ సమ్మె,కనీస వేతనాలు,సంఘం పెట్టుకొనే హక్కులు లేకుండా చేయడం జరుగుతుందని అన్నారు.కార్మిక చట్టాలను మార్చడం కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని,రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుపతలపెట్టిన సమ్మెను కార్మిక వర్గాలు మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక సంఘాల ఐక్య వేదిక ద్వారా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అన్నల్దాస్ గణేష్,ఐఎన్ టియుసి నాయకురాలు గొట్టే రుక్మిణీ,బిఆర్ టియు నాయకులు వెంగల శ్రీనివాస్,నాయకులు పాల్గొన్నారు.

## గర్జనపల్లిలో ముందస్తు బడిబాట

**సూర్యవీర్నపల్లి**



గర్జనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మండువేసవిలో సైతం ఉపాధ్యాయులు బడిబాట పడుతున్నారు. శనివారం గర్జనపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న తీరును తల్లిదండ్రులకు వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, తిరుపతి జాదవ్, స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, జవహర్ లాల్ తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, భాస్కర్, గజన్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట బంద్ ప్రశాంతం

**- తెరుచుకుని దుకాణాలు - పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం**
**- పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు**

**సూర్య గంభీరావుపేట**




జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా శనివారం గంభీరావుపేట బంద్ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ హిందూ ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో గంభీరావుపేట పట్టణంలో వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఒక్క షాపు కూడా తెరుచుకోకపోవడంతో ప్రధాన రహదారులన్నీ నిర్మానుషమయ్యాయి. ఇట్టి బంద్‌కు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు, నాయకులు మద్దతు తెలిపి పాల్గొన్నారు.పాకిస్తాన్ దిష్టిబొమ్మతో ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి తెలంగాణ స్తూపం వద్ద పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక, పలు పార్టీల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పత్రికా మిత్రులకు పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు

**- ఎంపీడీవో భీమ జయశీల**

**సూర్య బోయినపల్లి**



మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని మండల ఎంపీడీవో భీమ జయశిల పత్రిక మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి చాలా అవసరం. ఇది సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వెలుగులోకి తీసుకురావడానికి, ప్రభుత్వం పని తీరును సమీక్షించడానికి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ శ్రీధర్, ఏపీవో సబిత, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,సూపర్డెంట్ రవీందర్, పత్రిక మిత్రులు పాల్గొన్నరు.

## కార్యకర్తను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లావుడ్య మోహన్ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మోహన్ ఆరోగ్య పరిస్థితిని ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ విగ్రమ ప్రతిష్టాపన మహోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం దేగావతండా గ్రామంలో సీతారామచంద్రస్వామి, ఏకశిల ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో కోపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ మానాల మోహన్రెడ్డి, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని సంమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగాపండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారన్నారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. మానాల గ్రామంతో పాటు గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు తూమ్ జలపతి, దేగావత్ తిరుపతి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనాలు ఆకస్మిక తనిఖీ

**- రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్**

**సూర్య బోయినిపల్లి**



మండలం కోదురుపాక చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కి సంబందించిన అన్ని బస్సుడిపో వాహనాలను ఆపి డ్రైవర్ లైసెన్స్, కండక్టర్ లైసెన్సులను జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ శనివారం రోజున ఉదయం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారి వంశీధర్ మాట్లాడుతూ డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని, పక్క ఉన్న ప్రయాణికులతో ముచ్చటించద్దని కౌన్సిలింగ్ నిర్వహించారు. చాలామంది డ్రైవర్లు, కండక్టర్లు వారి వారి లైసెన్స్‌లను మొబైల్‌లో చూపించారు. కండక్టర్ లైసెన్స్ లేని రెండు ఆర్టీసీ బస్సు కండక్టర్లపై కేసు నమోదు చేశామని తెలిపారు. పత్రాలులేని మూడు సరుకు రవాణా వాహనాలను సీజ్ చేసి బోయినిపల్లి మండల పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్‌తో పాటు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రశాంత్, హెూమ్ గార్డ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో దోస్తు అడ్మిషన్లు ప్రారంభం

**- కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

**సూర్య గంభీరావుపేట**




మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు (అంతేంటకేషన్ & రిజిస్ట్రేషన్స్) ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పాసైన, గంభీరావుపేట, ముస్తాబాద్ మాచారెడ్డి పరిసర మండలాల, గ్రామాలకు చెందిన విద్యార్థులు దోస్తు ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందాలని, మొదటి ప్రాధాన్యతగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. దోస్త్ అడ్మిషన్ల కొరకై సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ కవిత 9492556586.

## ఇల్లంతకుంట సర్కార్ దవఖానకు 'బిటిఆర్ కూలర్' అందజేత

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల సర్కార్ దవఖానకు ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా బిటిఆర్ ఫౌండేషన్ కూలర్‌ను మండల వైద్యాధికారిణి జీవన జ్యోతి, సిబ్బందికి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బేంద్రం తిరుపతి రెడ్డి శనివారం అందజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో అర్హులను గుర్తించడం అధికారులదే బాధ్యత

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను అందించే బాధ్యత అధికారులది అని,ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ,ఆశావహులు అర్హుల జాబితా ,లబ్ధిదారుల సమస్యలు తదితరుల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



నిజమైన లబ్ధిదారులు గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను అందించే బాధ్యత అధికారులది అని,ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుంద ని, ప్రత్యక్షంగా లబ్ధిదారుల గృహ నిర్మాణ పరిశీలన చేయాలని,నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని ఆదిశగా చొరవ తీసుకో వాలని సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మదన్ మోహన్, కమిషనర్ లు స్పందన, మనోహర్, ఎంపీడీవో లు, డి ఈ హౌసింగ్ ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ కు ఉద్యోగుల వినతి

**సూర్య జగిత్యాల**

దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 57 అంశాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు.శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యేను కలిసి ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్



వారి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 57 అంశాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేయగా ముఖ్యమంత్రి, మంత్రుల కమిటీ, అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్ర మంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మిరియాల నాగేందర్ రెడ్డి, కన్వీనర్ కందుకూరి రవిబాబు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన పీఎస్ఆర్

**సూర్యఎండపల్లి**



ఎండపల్లి మండలం గోడిసెల పేట గ్రామానికి చెందిన మెరుగు కుమారస్వామి కూతురు మెరుగు రిషిత ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 520/600 మార్కులు సాధించింది, తెలంగాణ మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పెగడపెల్లి, గొల్లపెల్లిస్కూల్లో పదవ తరగతి చదివి మంచి మార్కులు సాదించినందుకు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు దంపతులు రిషితను అభినందించారు. ఈ సందర్భంగా పిఎస్ఆర్ మాట్లాడుతూ భవిషత్ లో కూడా ఉన్నత చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోని ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. వారి వెంట వెల్గటూర్ మాజీ వైస్ ఎంపిపి ముస్కు కవితాదేవెంధర్ రెడ్డి ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతులపై అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ,ఆశావహులు అర్హుల జాబితా ,లబ్ధిదారుల సమస్య లు తదితరుల అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నిజమైన లబ్ధిదారులు గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను అందించే బాధ్యత అధికారులది అని,ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ప్రత్యక్షంగా లబ్ధిదారుల గృహ నిర్మాణ పరిశీలన చేయాలని నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని ఆదిశగా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో మదన్ మోహన్ కమిషనర్ లు స్పందన, మనోహర్, డిఈ హౌసింగ్ ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కోర్టులో మౌలిక సదుపాయాలు కల్పించండి

# ఎమ్మెల్యేను కోరిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రం లో గల జిల్లా కోర్టు లో మౌలి క సదుపాయాలు కల్పిం చేలా చొరవచూపి కృషి చేయాలని జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ శ్రీరాములు, అందె మారుతి లు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ ను కోరారు. బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు శనివారం జిల్లా కోర్టును జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సందర్శించారు. .ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోర్టు కు అవసరమైన మౌలిక సదుపాయాలు ,నూతన కోర్టు ,కోర్టు హాల్,నూతన పోస్టుల,అడ్వకేట్ ల సమస్యలు తదితర విషయాలపై జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి అందె మారుతి, ఉపాధ్యక్షులు మహేందర్, సీనియర్ అడ్వకేట్స్ జనార్ధన్ రెడ్డి,బండ భాస్కర్ రెడ్డి, కొలుగురి దామోదర రావు, నరేందర్, మదన్ మోహన్, ఎర్ర నర్సయ్య, లక్ష్మి నారాయణ, సంజీవరెడ్డి, రమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, కరవత్తుల భూమయ్య, రమణ న్యాయవాదులు, తదితరులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకునికి ఏనుగు పరామర్శ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దూలూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకునికి శనివారం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మిట్టపల్లి గంగారెడ్డి గాయపడి కరీంనగర్ హాస్పిటల్ లో చేరగా ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి

## - బీజేపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీసీ కులదరణ నిర్వహిం చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చారిత్రక నిర్ణయానికి స్వాగతిస్తూ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేశ్ ఆధ్వర్యం లో స్థానిక నంది చౌరస్తా వద్ద మోడీజీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు హాజరయి మాట్లాడుతూ ...బీసీల హక్కులను గుర్తించి ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రజల నుండి అభినందనలు అందుకుంటుందని, అన్ని వర్గాల పట్ల సమాన దృష్టి కోణం కలిగిన నాయకుడు కేవలం నరేంద్ర మోడీ అని, ప్రధానమంత్రి ప్రపంచ దేశాలకి ఆదర్శమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఓ బి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా నాయకులు సుధా వేణి మహేష్ ,ఇందూరు తిరుమల వాసు ,కస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్,ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి కైరాకొండ రాజగంగాధర్, మేకల గణేష్, తోట రాజేష్ అక్మల్ తాహెర్,తోట దుర్గాప్రసాద్, ఓం ప్రకాష్, ముల్క మణిరాజ్, గిన్నెల శ్రీకాంత్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధితకుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం ఐలాపూ ర్ గ్రామానికి చెందిన ఇరు వురు ఇటీవల మరణిం చగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జువ్వడి కృష్ణారావు ఈరోజు గ్రామంలో మృతుల కుటుంబీకులను పరామర్శించారు, గ్రామానికి చెందిన బెజ్జారపు శ్రీనివాస్ చెప్యా ల నరేష్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుల స్వగృహాలలో ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ. తిరుమల గంగాధర్, మాజీ కె డీసీసీ బి డైరెక్టర్ నాగునూరి గంగాధర్ గౌడ్, ఏలేటి పుల్లారెడ్డి, బెజ్జారపు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన హోంగార్డ్ కు ఆత్మీయ వీడ్కోలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 34 సంవత్స రాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందు తున్న రామచం ద్రంను జిల్లా పోలీస్ కార్యాల యంలో శనివారం అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. రామచంద్రం పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



యాసంగి పంట కొనుగోలులో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండలంలోని కుర్మపల్లి, అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలు, హామాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాడీ మానిటరింగ్ అధికారి శివప్రసాద్, కార్యనిర్వహణ అధికారి తిరుపతిలు ఉన్నారు.

# ప్రతిభావంతులకు క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**


**సూర్య- సుల్తానాబాద్**



క్రీడలతో శారీరక అభివృద్ధితోపాటు, మానసిక ప్రశాంతత ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన వేసవి కోకో, వాలీబాల్ శిక్షణ శిబిరాలను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. సీఎం కప్పేట రాష్ట్రవ్యాప్తంగా పోటీల నిర్వహించి యువతను ప్రోత్సహించింది అన్నారు. చదువుతో పాటు క్రీడలను భాగంగా ఎంచుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకొని క్రీడల్లో రాటుదేలాలని తెలిపారు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు సుల్తానాబాద్ లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నాయకులు గాజుల రాజమల్లు సాయిరి మహేందర్, ముత్యాల రవీందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ఆమిరిశెట్టి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, అమీరి శెట్టి రాజలింగం, అంతర్జాతీయ క్రీడాకారుడు కోకో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, వాలీబాల్ కోచ్ ప్రవీణ్ తదితరులు న్నారు.

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించారు. ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ అయినటువంటి అక్రూంట్ ఐటి సొల్యూషన్స్ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులు సుమారు 150 మంది హాజరయ్యారు అందులో 45 మంది విద్యార్థులు రాత పరీక్షలో సెలెక్ట్ అయ్యారు. వీరికి సోమవారం నాడు టెక్నికల్ రౌండ్ నిర్వహించి ఎంపిక చేసుకుంటామని కంపెనీ వారు తెలియజేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు, మౌలిక సౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ అక్రూంట్ ఐటీ సొల్యూషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మాయి వివాహానికి బాల్యమిత్రులు చేయూత

**సూర్య- సుల్తానాబాద్**



పట్టణంలోని గాంధీనగర్కు చెందిన దూడం శ్రీనివాస్ కూతురు ప్రవల్లిక వివాహానికి 1992 ఎస్సెస్సీ బ్యాచ్ బాల్య మిత్రులు ఆర్థిక చేయూత అందించారు. మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా రూ. 62,228/- నగదును దూడం శ్రీనివాస్ కు అందజేశారు. తన కూతురు వివాహానికి ఆర్థిక సహాయం చేసిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు సహకరించిన ఇతర మిత్రులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజబీంకర్ శ్రీనివాస్, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కామని వెంకట రమణ, సర్వర్ పాషా, చిలగాని వెంకటేశంలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సివిల్ సప్లై అధికారులు జి రవీందర్ రెడ్డి, మహేష్లు అన్నారు. శనివారం మండలంలోని పెగడపల్లి, శ్రీరాంపూర్, మొట్లపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకొని రసీదులను పరిశీలించారు. రాబోయే రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సమ్మయ్య, అజయ్, సతీష్, అశోక్, రజిత ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ బాను ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య ఎలిగేడు**



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్లో శనివారం ఎమ్మెల్సీ తానిపర్తి బాను ప్రసాద్ రావు 59 వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాల మహేశ్వర రావు, చక్రధర్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ రావు, మండిగా రాజనర్సు, ఐలయ్య,మాడ కొండల్ రెడ్డి, వేణు మాధవరావు, సాయి పవన్, ఇరుగురాల తిరుపతి, ఎండి ఖలీల్,నర్నెని సుధాకర్ రావు,కోరుకంటి వెంకటేశ్వరరావు,కప్పల ప్రవీణ్,సబ్బు శ్రీధర్, బుర్ర రాజు, గణేష్,కళ్ళెం శ్రీనివాసరెడ్డి,గుడుగుల మహేందర్,కొత్తిరెడ్డి శరత్ రెడ్డి,చింతిరెడ్డి నారాయణరెడ్డి,బూర్ల సత్యం, భూపతి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో అడ్మిషన్లకై దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య- సుల్తానాబాద్**

మండలంలోని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసి, ఎంపీహెచ్డబ్ల్యూ ఇంగ్లీష్ మీడియం కోర్సులలో సీట్ల కొరకు అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు, అడ్మిషన్ల కొరకు ఈ నెల 5 నుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలను సందర్శించి దరఖాస్తులు అందజేయాలని, మరింత సమాచారం కొరకు 9963471638 లో సంప్రదించగలరని విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎం.స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంటర్ మొదటి సంవత్సరానికి ప్రవేశాల స్వీకరణ

**- ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మల్యాల మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాల కోసం ఈనెల 5 నుండి 20 వరకు ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య తెలిపారు.పదో తరగతి పాసైన విద్యార్థులు ఆన్లైన్లో ఉచితంగా అప్లై చేసుకోవచ్చని,ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎంఈసిలో ప్రతి గ్రూపులో గల 40 సీట్లకు గాను త్వరగా ఆన్లైన్ లో అప్లై చేసుకుని అడ్మిషన్ పొందాలని సూచించారు. మోడల్ స్కూల్లో చేరే విద్యార్థినిలకు ఉచిత హాస్టల్ సౌకర్యం కలదని, కళాశాల ప్రిన్సిపల్ పోచయ్య తెలిపారు.

## జేఎన్టీయూలో ప్రశాంతంగా ముగిసిన ఎప్సెట్ పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎప్ సెట్ లో భాగంగా గత రెండు రోజులుగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఇంజనీరింగ్ విభాగ పరీక్షలు శనివారం ముగిశాయి. ఉదయం జరిగిన పరీక్షలో 100 మంది విద్యార్థులకు గాను 100 మంది హాజరైనారు. సాయంత్రం 100 మంది విద్యార్థులు 96 మంది హజరైనట్టు ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్సై చంద్ర కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# కవ్వంపల్లి అధికారిక కార్యక్రమమా కాంగ్రెస్ పార్టీ సమావేశమా

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి - ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో సభావేదికపై కాంగ్రెస్ నాయకులేందుకు**

**సూర్య. ఇల్లంతకుంట.**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారిక కార్యక్రమమా కాంగ్రెస్ పార్టీ సమావేశామా ప్రజలకు చెప్పాలని మండల బి ఆర్ ఏస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం రోజున నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పై కార్యక్రమంలో సభా వేదిక పై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే,జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కూర్చోవడం ఏమిటని, ఇది ఎమ్మెల్యే అధికారికా కార్యక్రమమా లేకుంటే కాంగ్రెస్ పార్టీ సమావేశమా దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు



ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎప్పుడూ అమలు చేస్తుందో ఎమ్మెల్యే గారు చెప్పడం లేదని, ఆసరా పెన్షన్ల పెంపు లేదు, 500ల గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రావడం లేదు, కొత్త పెన్షన్లు లేవు, రైతు కూలీలకు ఇస్తామన్న 12000 లు వంటి హామీలు ఎక్కడపోయాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసమే అడ్డగోలు హామీలు ఇచ్చిందని,తీరా అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు.రైతు ఋణమాఫీ చేస్తామని చెప్పిన మాట ఇప్పటి వరకు పూర్తి చేయలేదని,గత యాసంగి సీజన్ నుంచి ఇప్పటి వరకు ఐదు నెలలుగా రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వడం లేదన్నారు. మరో 20 రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అయ్యి రైతులు వరినార్లు పోసుకునే సమయం వచ్చిందని ఇంకెన్నడు రైతులకు రైతుబంధు డబ్బులు వేస్తారని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పలుగా పేరుకుపోయిందని లారీలు రాకపోగా,ధాన్యం తూకం వేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న కూడా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు చీమకుట్టినట్లైన లేదని దుయ్యబట్టారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎండి సాదుల్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, దమ్మని మధు, పలు గ్రామాల నాయకులు వున్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా వెంటాడుతాం

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలు పరిచారో చెప్పాలని బి ఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆరు గ్యారంటీలు అమలు కాకపోవడం చాలా దురదృష్టకరమని,వృద్ధులకు, వితంతులకు,18 సంవత్సరాలు నిండిన యువతులకు ఇచ్చిన హామీలు ఏమైనాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని,మొన్న జరిగిన రజతోత్సవ సభను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని, కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గ్రామీగా నిలిపిన వ్యక్తి అని కొనియా డారు. పనికిమాలిన కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదని హితవు పలికారు.ఆరు గ్యారంటీలు అమలాయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టే ప్రసక్తే లేదని వారు హెచ్చరిం చారు.ఈ కార్యక్ర మంలో మట్టే శ్రీనివాస్,ముగ్ధం అనిల్,గాజుల మహేష్,షైక్ అప్రోచ్, కొండి నవీన్,రాజు,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాన్ని-అభినందించిన జన విజ్ఞాన వేదిక

**సూర్య బోయినపల్లి**



2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు-568 సాధించిన విద్యార్థి పోతుగంటి మణికంఠ ను జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాలువాతో నగదు పారితోషికంతో ఘనంగా సన్మానించడం జరిగింది. అంతేకాకుండా అత్యంత నిరుపేద విద్యార్థిని చేరదీసి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరదాక ఉచిత విద్య, భోజన సౌకర్యం కల్పించి మట్టిలో మాణిక్యాన్ని తయారు చేయడానికి కృషి చేసినటువంటి రంగినేని ట్రస్ట్ రంగినేని మోహన్ రావు ట్రస్ట్ లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులందరినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ సి. రామరాజు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు సంపతి రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ద్యావనపెల్లి శ్రీహరి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు

**.సూర్య బోయినపల్లి**




మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 3వ రోజున " స్వచ్ఛతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వాలంటీర్లు పారిశుధ్య పనుల్లో పాల్గొని గ్రామ పరిసరాలను శుభ్రపరిచి, గ్రామస్తులకు స్వచ్ఛతా ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా.మాధవి , డా.అరుణ్ బాబు , సహాయక అధ్యాపకులు డా.ప్రియదర్శిని, డా.సతీష్ , విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపేల నినాదాలతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు , ఓటు గొప్పతనము తెలియచేస్తు ప్రజలను తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామస్తుల ముందు విద్యార్థులు " వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు (AI) యొక్క ప్రాధాన్యత " పైన నాటకం ప్రదర్శించారు .

## గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వ విప్ అభినందన

**సూర్యవేములవాడ**



వేములవాడ మండలంలోనే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని మొదటి ర్యాంకు సాధించడం అభినందనీయ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వేములవాడ మండల టాపర్ గా నిలిచిన గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని పొన్నం రశ్మిని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభినందించారు. 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి టాపర్ గా నిలవడంతో క్యాంప్ ఆఫీసు లో ప్రభుత్వ విప్ రశ్మిని ఘనంగా సన్మానించారు.అలాగే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని సానియ ఆర్ఫిన్ మెరుగైన ఉత్తీర్ణత సాధించటంతో ప్రత్యేకంగా సన్మానించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ మండలంలోనే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని మొదటి ర్యాంకును అలాగే జిల్లాలో రెండువ ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలని, ఒకసారి తక్కువ మార్కులు వచ్చాయనీ కుంగిపోకుండా అనునిత్యం పోరాడుతూనే ఉండాలని, ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంగా స్వీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమ రమేష్, డైరెక్టర్ శివ సాయి చరణ్, ప్రిన్సిపాల్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరినగరం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు 2025-2028 సంవత్సరములకు గాను నూతన కార్యవర్గం శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా ఎంపిక చేయబడినది. అధ్యక్షులుగా కరుణాకర్ రావు, ఉపాధ్యక్షులుగా గోలి పూర్ణచందర్, కార్యదర్శిగా ఇంజినీర్ కోల అన్నారెడ్డి, సహాయ కార్యదర్శిగా కొత్తూరి ముకుందం, కోశాధికారిగా గట్టు రాంప్రసాద్, సభ్యులుగా నడిపెల్లి దీనదయాళ్, గట్టు శ్రీనివాస్, శ్రీమతి అప్పిడి వకుళాదేవి, సముద్రాల రాజమౌళి ఎంపికైనట్లు శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ప్రాంత కార్యదర్శి ముక్కాల సీతారాములు తెలిపారు.వీరి ఎంపిక పట్ల కరినగర్ విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సమితి అధ్యక్షులు డా. చక్రవర్తుల రమణా చారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, బుస్స శ్రీనివాస్, నిరంజనా చారి (ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంచాలక్) , తాటి రాజేశ్వర్ రావు, డా. ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, బండి సంపత్, డా సత్య విద్యాసాగర్, డా.కిషన్ తదితరులు అభినందనలు తెలిపారు.

## భూ నష్టపరిహారం అడిగినందుకు రైతుపై ఫిర్యాదు చేయడం అన్యాయం

**-ధర్మాసమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్**

**సూర్య రుద్రంగి**



రుద్రంగిలో సురమ్మ ప్రాజెక్టు వెళ్లె ఎల్లంపల్లి వరద కాలువ పనుల్లో భూములు కోల్పోయిన రైతులు భూ నష్టపరిహారం అడిగినందుకు రైతులపై అధికారులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం అన్యాయమని ధర్మాస మాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో వరద కాలువ పనుల్లో భూములు కోల్పోయిన రైతులు విలేకరులతో సమావేశం నిర్వహించారు. బాధితులకు ధర్మాసమాజ్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ జీవనోపాధి అయినటువంటి వ్యవసాయ భూమి, ఇంటి స్థలాలను కోల్పోయిన తమకు భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని అడిగినందుకు తమపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనంతరం ధర్మాసమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద కాలువ పనుల్లో చాలా మంది రైతులకు చెందిన ఇండ్లు, వ్యవసాయ భూములు ముంపుకు గురవుతుందన్నారు. నష్టపరిహారం చెల్లించాలని పలుమార్లు అధికారులను విన్నవించుకున్న లాభం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైన అధికారులు భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం చెల్లించి రైతులకు న్యాయం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దులు, ఉదయ్, రమేష్, రాజేందర్, భూములు కోల్పోయిన రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గంధ్యాడపు రాజేందర్ తండ్రి గాలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విషయం తెలుసుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్ నాయకులు రాజారాం గంధ్యాడపు రాజు మాజీ ఎంపీటీసీలు కమలాకర్ రెడ్డి,ఎగదండి స్వామి, బిక్షపతి తదితరులు ఉన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి జడ్పి మాజీ వైస్ చైర్మన్ పరమార్శ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని రామోజీపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ బెజ్జంకి శ్రీనివాస్ తండ్రి రాజయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహరెడ్డి లు పరామర్శించారు.గ్రామ శాఖ అధ్యక్షులు కేశవేణి శ్రీనివాస్, మేరుగు రాజు, పలువురు నాయకులు వున్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై అపోహ, అనవసర ఆందోళనల వల్ల పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

సూర్య కరీంనగర్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని,అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డుతో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని,



అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్ఫ్ లాంటి చట్టం లేదనీ, కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్ఫ్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్ఫ్ ల్యాండ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్ఫ్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్ఫ్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి, కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారా లు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీ నంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్‌పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు.వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజ నాల కోసమేనని, సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు, పారదర్శకత, డిజిటలైజేషన్, అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యలతో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్ఫ్‌కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్ఫ్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్ఫ్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్ఫ్‌పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు.

## ఘనంగా ఏ ఐ ఎఫ్ బి ఆవిర్భావ వేడుకలు

సూర్య కొత్తపల్లి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టిన మహోన్నత వ్యక్తి స్థాపించిన పార్టీ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అని గొప్ప చరిత్ర గల పార్టీ అని కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు.


## ప్రకటన

రూప గుండేటి D/O సుదర్శన్ R/O కోరుట్ల అను నా పేరు వివాహం తర్వాత వాసాల కళ్యాణి W/O విజయ్ D/O సుదర్శన్‌గా మార్చబడినది.కావున రెండు పేర్లు నావేనని తెలియజేస్తున్నాను.


ఇట్లు
వాసాల కళ్యాణి W/O విజయ్
కోరుట్ల

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## జిల్లా ఇంటర్ విద్యాధికారికి సన్మానం

సూర్య కరీంనగర్



కరీంనగర్ జిల్లా ఇంటర్ విద్యాధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గంగాధర్‌ను శనివారం రోజున తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల గ్రంథ పాలకుల సంఘం బాధ్యులు ఎన్.రామ్మోహన్ టి.రాజేశంలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పూలగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్తపెల్లి మండలం తహసిల్దార్ని కలిసిన బిజెపి నాయకులు

సూర్య కొత్తపల్లి



రామడుగు మండలం నుంచి ఇటీవల బదిలీపై కొత్త పెల్లి మండలం వచ్చిన తహసి ల్దార్ శ్రీమతి వెంకటలక్ష్మి గారిని పశ్చిమ జోన్ బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కార్యాలయంలో కలసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారె డ్డి, పొన్నాల రాము,జి మోహన్ రెడ్డి, కొంగల రాజిరెడ్డి, వి.అభిషేక్ రెడ్డి, గోలె తిరుపతి, రేణు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సూర్య గంగాధర



ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిధులతో గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలో శనివారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ తెలిపారు.30 లక్షల రూపాయలకు నిధులతో సిసి రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం,బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్,మాజీ మండలాధ్యక్షుడు కోల అశోక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నారాయణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ సదాల భాస్కర్,జిల్లా చేనేత సెల్ కన్వీనర్ శ్రీపతి రాజేంద్ర ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, బిజెపి నాయకులు హర్ష రాజు,ఆకుల మనోహర్, వడ్నాల రాజు,గాలిపల్లి శ్రీనివాస్,తాళ్ల రాజశేఖర్,దయ్యాల ప్రణయ్ యూత్ అధ్యక్షుడు కడపల తిరుపతి, ముధం అనిల్, బొమ్మెన చంద్రశేఖర్,మహేష్,నరేష్,శ్రీనివాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

సూర్య కరీంనగర్ టౌన్



స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే" సందర్భంగా విద్యార్థులకు పత్రి క స్వేచ్ఛపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రభావం అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా మీడియా పోషిస్తున్న పాత్ర చాలా గొప్పదని అలాగే మీడియాకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులను కాపాడావల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పత్రిక ప్రపంచానికి లాభాలు, నష్టాలు ఉన్నాయని వాటిని గ్రహించుకుంటూ పత్రికా రంగం ముందుకు వెళ్లాలని సూచించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఏ సి ఓ బి.సంపత్ కుమార్, ఏవో బి. శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ధనపురి సాగర్, బైరం మహేష్, పాల్గొన్నారు.

## డంపు యార్డ్ హటావో...

**- కోతి రాంపూర్ బచావో నినాదంతో ఆందోళన..**

సూర్య కరీంనగర్




డంపు యార్డ్ హటావో, కోతి రాంపూర్ బచావో నినాదంతో స్థానిక వంసిద్ధి కాలనీ ప్రజలు, నాయకులు శనివారం రోజున రోడ్డెక్కి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు వరసిద్ధి నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, డంప్ యార్డ్ వద్ద చెత్త తరలింపు వాహనాలను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వరసిద్ధి కాలనీ వాసులు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో డంపు యార్డ్ వద్ద నిత్యం మంటలు చెలరేగుతున్నాయని, దట్టమైన పొగతో స్థానిక చుట్టుపక్కల ప్రజలు, కాలనీవాసులు చాలా ఇబ్బందులనుఎదుర్కొంటున్నామని తెలిపారు. సరిగా ఊపిరి తీసుకోలేక అనేకమంది అస్వస్థత గురవుతున్నారని, ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధులతో అనారోగ్య బారిన పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా వేసవి సెలవుల్లో పిల్లలు బయటికి వచ్చే పరిస్థితి లేదని, పొగతో లేని వ్యాధుల బారిన పిల్లలు పడితే వారి భవిష్యత్తు ఏమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.డంపు యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం, అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణం చర్యలు తీసుకోకపోతే, కోతి రాంపూర్ చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలు, వివిధ పార్టీల నేతలతో డంపు యార్డ్ సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి తగిన కార్యాచరణతో ఆందోళన, పోరాట కార్యక్రమాలను ఉదృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్‌ని కలిసిన బేడా బుడగ జంగం సంఘ నాయకులు

సూర్య తిమ్మాపూర్



రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం కులానికి చెందిన పలువురు సంఘ సభ్యులు,మాజీ వార్డు సభ్యుడుతో కలిసి ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో బుడగ జంగం కుల సంఘానికి తీవ్ర అన్యాయం జరిగిందని జిల్లా అడిషనల్ కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుల సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 700 పైగా కుటుంబాలు గల బేడ బుడగ జంగాలకు కనీసం ఒక్క ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోవడం శోచనీయం అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి చదువులో ఇదివరకు వెనుకబాటుతోపాటు, వృత్తి రీత్యా సంచార జీవితం గడుపుకుంటూన్న ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లులు వెంటనే మంజూరు చేయాలని అన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు నివారించాలి

**- విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం**

సూర్య, హుజురాబాద్



విద్యుత్ ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించడం అత్యంత అవసరం అని హుజురాబాద్ డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) ఎస్.లక్ష్మారెడ్డి, డివిజనల్ ఇంజినీర్ టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్ ఉపేందర్‌లు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది, వినియోగదారలు విద్యుత్ సంబంధిత ప్రమాదాలకు దూరంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. విద్యుత్‌తో పని చేసే సందర్భాల్లో ఆచరించవలసిన భద్రతా మార్గదర్శకాలను పాటించాలని, వాటి వల్ల ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని వారు అన్నారు. అధికారులు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్, పలువురు సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజినీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## - అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.. - ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలి..

### - జిల్లా కలెక్టర్? పమేలా సత్పతి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటనలో సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచి నీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలనీ అన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలనీ అన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్టవచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి (104 డిగ్రీలఫారన్ హీట్) మెదడు మీద ప్రభావం చూపుతుందని, తెలిపారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక్షంగా అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. దూర ప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరువాత చేయాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచి నీరు తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి తీసుకు వెళ్లాలని, చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు అలాగే చేస్తూ ఉండాలని సూచించారు. అధికారులు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటివి సరఫరా చేయాలని కోరారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడలి అని అన్నారు . బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు

# వివాహిత హత్య కేసులో నిందితుల అరెస్ట్




**సూర్య కొడిమ్యాల 02**

కొడిమ్యాల మండల కేంద్రంలో వివాహిత హత్య కేసులో నిందితుడుని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం వివాహిత హత్య విషయం శుక్రవారం వెలుగులోకి రాగ కొడిమ్యాల ఎస్ఐ కేసు నమోదు చేయడంతో విషయం తెలిసిన నిందితుడు శనివారం తన ద్విచక్ర వాహనం పై పారిపోతున్న సమయంలో చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు పట్టుకున్నట్లు డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. నిందితుడు ఆవుదుర్తి మహేందర్,అతని తల్లి ఆవుదుర్తి వజ్రవ్వ, నిందితుడి తండ్రి అవుదుర్తి లక్ష్మణ్ ,నిందితుడి తమ్ముళ్లు అనిల్, వెంకటేష్ లు కూడా పెళ్లిసమయంలో కట్నం తక్కువ తెచ్చావని దానికి తోడు పిల్లల్ని కనలేదని వేధించేవారని తెలిపారు .నిందితుడి ఏ పని చేయకపోవడంతో ఆర్థిక భారం ఎక్కువ కాగా మృతురాలు కరీంనగర్ లోని ప్రైవేట్ షాపింగ్ మాల్ లో ఉద్యోగం చేసేదాని ఇట్టి డబ్బులు కూడా నిందితుడే తీసుకునే వాడని ఇట్టి విషయంలో ఇరవై రోజుల క్రితం మల్లాపూర్ గ్రామంలో గంగాధర మండలంలో పంచాయతీ కూడా జరిగినది. అట్టి పంచాయతీలో మృతురాలిని బాగా చూసుకుంటా అని కరీంనగర్ లోని తన కిరాయి ఇంటికి తీసుకెళ్లాడని తెలిపారు. అయితే తన అప్పులు తెర్చేందుకు మెడలో పుస్తులు తాడు ఇవ్వమని అడగగా పుస్తెలా తాడు తన తల్లిగారు పెట్టినదిగా చెప్పి ఇవ్వనానగా నిందితుడు మృతురాలిని చంపితేనే పుస్తెలా తాడు తీస్కోవచ్చని పథకం వేసి మృతురాలి 26-04-2025 రోజున వేములవాడ నల్లగొండ దైవ దర్శనలకు వెళ్లుదమని నమ్మించి దైవ దర్శనలా అనంతరం కొడిమ్యాలలోని తన ఇంటికి తీస్కొని వచ్చి మృతురాలిని నైలాన్ త్రాడుతో మెడ చుట్టూ బిగించి చంపినాడు .మృతురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు సృష్టించేందుకు నైలాన్ తాడును ఇంటి స్లాబ్ కి గల ఇనుప రాడ్ కి కట్టి మృతురాలి మెడలో గల పుస్తెలా తాడు తీసుకొని వెళ్లి ముత్తుట్ ఫైనాన్స్ గంగాధర నందు గోల్డ్ లోన్ తీసుకొని అట్టి డబ్బుతో తన అప్పులు తీర్చినాడు. అయితే నిందితుడైన మహేందర్ పై పోలీస్ కేసు అయిన విషయం తెలిసి ఎటైనా పారిపోదామని తన మోటర్ సైకిల్ పై పారిపోతుండగా చెప్యాల %శ% రోడ్ వద్ద పోలీస్ వారు పట్టుకున్నారని తెలిపారు.

# ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచి నీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలనీ అన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలనీ అన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్టవచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుందని, తెలిపారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక్షంగా అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపం లోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడలి అని అన్నారు . బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.



# పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

విద్యార్థులు పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అభినందించారు గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విగ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551 మార్కులు సాధించారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిహర్షిత్ 573, భానుతేజ 562, నవజీత్ 561, సుశృత 558, కావ్య 545, మైత్రి 531, భవ్య 535 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఐఐటీ లక్ష్యంగా కష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా విద్యాలయాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో దారుణ హత్య చోటు చేసుకుంది. మహిళను సిమెంట్ ఇటుకతో తలపై కొట్టి దారుణంగా చంపిన ఘటన జిల్లాలో సంచలనం రేపింది. మద్యం మత్తులో నిందితుడు మహిళను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం...మంచిర్యాల జిల్లా ఐబీ తాండూర్‌కు చెందిన మోటం- తూర్పాటి సమ్మక్కను పత్తి కనకయ్య అనే వ్యక్తి హత్య చేశాడని, సమ్మక్క, కనకయ్యలు కలవచర్ల లోని బంధువుల ఇంటికి రాగా, శుక్రవారం రాత్రి కనకయ్యతో మద్యం మత్తులో మాట మాట పెరిగి క్షణికావేశంలో సిమెంట్ ఇటుకతో సమ్మక్క తలపై మోది హత్య చేసినట్లు తెలుస్తోందన్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

# అర్చకులకు అండగా ఉంటా ఆది శ్రీనివాస్.

**సూర్య,వేములవాడ:**

ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల సాధనకు సహకరించాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు రాచర్ల పార్థసారథి, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం కలసి వినతి పత్రాన్ని అందించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అర్చకులకు అండగా ఉంటానని మీ సమస్యల సాధనలో నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ నూతన దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా లో కొత్తగా ధూప దీప నైవేద్యాలకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలకృష్ణ, జిల్లా ముఖ్య సలహాదారు గొంగళ్ళ ఉమాశంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి చర్లపల్లి సీతారాములు, వేములవాడ ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చర్లపల్లి లక్ష్మీకాంతం, దాశరధి తదితరులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**- సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపేతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని, భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ నిర్మాణం పనులు పూర్తవుతున్నాయని, త్వరలోనే ఆలయ ప్రతిష్ఠ జరుగుతుందని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని పేర్కొన్నారు. మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు. ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్, సిద్ధిపేట, హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలి

**- పదిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య గంభీరావుపేట**



విద్యార్థులు పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకాంక్షించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతె శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అభినందించారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామం లోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విగ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఐఐటీ లక్ష్యంగా కష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలతతో పాటు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టుల పంపిణి

**సూర్య కొడిమ్యాల**




కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ టీం క్రీడాకారులకు చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ టీ షర్టులను పంపించగా శనివారం రోజున BRS పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి కనబరచాలని అన్నారు. చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ అనేక మంది క్రీడాకారులను విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. పదవి ఉన్నా లేకున్నా అనాథ పిల్లలను ప్రతి దసరా పండగకి ఇంటికి పిలిపించి కొత్త బట్టలు పెట్టి వారితోనే కలిసి పండగ జరుపుకునే గొప్ప నేత రవిశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో BRS పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, BRS యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, BRS మండల ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రభుదాస్, సీనియర్ నాయకులు బింగి మనోజ్ కుమార్, బైరి వెంకటి, రాచకొండ చంద్ర మోహన్, యువ నాయకులు పర్లపల్లి శ్రావణ్, అఖిల్, నాని, యువకులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ప్రభుత్వ విప్ పరామర్శ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజ ప్రభాకర్‌ను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ప్రభాకర్ కుమారుడు బ్రహ్మానంద స్వామి శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా భౌతిక కాయానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు తదితరులు ఉన్నారు.

## వాహనాల తనిఖీలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలో శని వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దీనిలో భాగంగా నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు, త్రిబుల్ రైడింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ మొదలగు వాటిపై ప్రత్యేక డ్రైవ్ కోరుట్ల పట్టణంలోని నంది విగ్రహం, కల్లూరు రోడ్డు బస్టాండ్ చౌరస్తా, మొదలగు ప్రదేశాలలో టీములుగా ఏర్పడి వాహనాల తనిఖీని నిర్వహించి నలభై వాహనాలు సీజ్ చేశారు. తనిఖీల్లో స్థానిక కోరుట్ల సీఐ సురేష్ బాబు, కోరుట్ల కథలాపూర్ ఎస్ఐలు శ్రీకాంత్, రామచంద్రం, నవీన్ కుమార్లు పాల్గొన్నారు.

## 5 నుంచి 19 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు

**సూర్య ఎలిగేడు**

ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు కింద ఎలిగేడు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు ఈనెల 5 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వ్యవసాయ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు 3 బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామ పంచాయతీ లో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎలిగేడు, బుర్హాన్ మియాపేటలలో మే 5,6 తేదీలలో, లాలపల్లి, నర్సాపూర్ లో మే 7,8, సుల్తాన్ పూర్, దూళికట్ట, నారాయణ పల్లి గ్రామాల్లో మే 9,12 తేదీలలో, శివ పల్లి, లోకపేట, ర్యాకల్ దేవుపల్లిలలో 13,14 తేదీలలో రాముల పల్లిలో మే 15,16 తేదీలలో, ముప్పిరి తోటలో మే 17,19 తేదీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశమును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ కు చెందిన ఆరేళ్ల అజయ్, మండల శేఖర్, బద్ధి భగవాన్ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం ఆయా మృతుల కుటుంబీకులను పరామర్శించారు . ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరంగా మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బన్న రాజేష్, ఉరుమడ్ల వెంకటి, బద్ధి మురళి, మ్యాదరి లక్ష్మణ్, జాగిలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కేవలం వృత్తికే,వ్యక్తిత్వానికి కాదు

**- అడిషనల్ ఎస్పీ భీమ్ రావు - హెూం గార్డ్ రామచంద్రంకు ఘన సన్మానం**

**సూర్య,రాయికల్**



పదవి విరమణ కేవలం వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదనీ జిల్లా అడిషనల్ ఎస్పీ భీమ్ రావు అన్నారు. రాయికల్ పట్టణానికి చెందిన పోలీస్ శాఖలో హెూం గార్డ్‌గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రంను జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రంను పూలమాల వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ భీమారావు మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగ నిర్వహణలో రామచంద్రం అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారనీ అన్నారు. సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి,పదవీ విరమణ చేసిన రామచంద్రం సేవను మరువమని,పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని,పోలీసు పదవి విరమణ కేవలం తన వృత్తికే,కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.

## ప్రభుత్వ భూమిలో నుండి రహదారి నిర్మాణం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి మండలంలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ భూమి నుండి రహదారి నిర్మాణం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తపల్లి మండల వాసులు కోరుతున్నారు. గత కొంతకాలంగా కొత్తపల్లి మండలంలో పలు ప్రభుత్వ భూములలో నుండి ఇష్టారాజ్యంగా రహదారులు నిర్మించి పలువురు అక్రమార్కులు అక్రమంగా వాడుకుంటున్నందున వారిపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి వారి పై చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మాట మార్చిన సర్కారు

**- మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి**

**సూర్య గన్నేరువరం**



రాష్ట్రంలో చాలామందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని లిస్ట్‌లో పేరుందని అధికారులు ఇంటి నిర్మాణం మొదలు పెట్టుకోవచ్చని, విడతలవారిగా 5 లక్షల రూపాయలు వస్తాయని చెప్పినారు. అప్పుడు లబ్దిదారులకు ఎలాంటి నిబంధనలు ఉంటాయని చెప్పలేదు. ఇప్పుడు డబ్బుల గురించి అడిగితే మీ ఇంటి నిర్మాణం ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400-600 చదరపు అడుగుల లోపు లేదు మీకు డబ్బులు మంజూరు కావు అని అధికారులు అంటున్నారని మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు ఇంటి నిర్మాణం ఆపేయాల్సి వస్తుందని చాలా మంది లబ్దిదారులు లబో దిబోమంటున్నారు, ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఎలాంటి నిబంధనలు లేవని ముందు చెప్పి, ఇప్పుడు షరతులు విధించటం దుర్మార్గం అని, ఎలాగు లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులకంటే అదనంగా వారి సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంది, కాబట్టి ముందుగా చెప్పినట్టుగా లబ్దిదారులందరికి 5 లక్షలు ఎలాంటి షరతులు లేకుండా చెల్లించాలని లేదంటే లబ్ది దారుల తరపున వారికి న్యాయం జరిగేంత వరకు బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ పత్రిక దినోత్సవం వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

ఘనంగా ప్రపంచ పత్రిక దినోత్సవం వేడుకలు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనవి అని నిరంతరం వార్త సేకరణలో జర్నలిస్టులు ఎంతో గాను కష్టపడుతూ సమాజానికి సేవ చేస్తున్నారని వారు సేవలు ఎంతో గొప్ప వని కొనియాడారు. పత్రికలు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని అన్నారు. ప్రజలకు వార్తలను చేరవేయడంలో పత్రికలు ఎంతో గాను పని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్,వంశీ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మధ్య, తరగతి ప్రజలకు వరం

## -కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

సూర్య- కోరుట్ల

కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన చైర్మన్ ఛాంబర్ ను ప్రారంభించి అనంతరం ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతర గతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియో జకవర్గంలోనీ కోరుట్ల పట్టణ, మండలానికి సంబ ంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జువ్వా డి నర్సింగరావు విచ్చేసి 17 లక్షల 35 వేల 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో



కలిసి పంపిణీ చేశారు .అనంతరం నర్సింగరా వు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమ స్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకు నేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు .దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో కులగణనకు అను కూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుం టున్నామన్నారు. ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ ,మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

సూర్య బీర్పూర్



బీర్పూర్ మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనే ప్రభుత్వ పాఠశాలలో మొద టి ర్యాంక్ సాధించిన కే అమూల్య 580 సాధించగా, అశ్విత 561, ఎం శ్రీహిత 551 మార్కులు సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ నరసింహామూర్తి,నాయకులు సుషేన్ ,హరీష్,ఉపాధ్యా యులు ధరణి, రఘుపతి, మంజునాథ్, ప్రజుల ,గౌతమి, గంగారాం ,మంగ , ఉమ,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్‌లను సన్మానించిన బీజేపీ నాయకులు

సూర్య రాయికల్



రాయికల్ మండలం లోని రామజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు పొంది ప్రథమ స్థానం సాధించిన ఎనుగంటి ప్రసన్న లక్ష్మి,ద్వితీయ స్థానం సాధించిన కట్కం అక్షయ లను బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ మార్కులు సాధించి,గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులను,అధ్యాపకులను అభినందించారు ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరు నరేందర్, నాయకులు కోల శంకర్,బోయిని నరేందర్,ఎనుగంటి నాగరాజు,వట్టిమల్ల శ్రీనివాస్,బంటి,కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన నిర్ణయం కాంగ్రెస్‌దే అని చెప్పుకోవడం సిగ్గుచేటు

- రెడ్డబోయిన గోపి

సూర్య సిరిసిల్ల టౌన్



కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న నిర్ణయం సంచలనమని,రైతులకు ఇస్తామన్న ధాన్యం డబ్బులు వారం లోపల ఇవ్వనట్లైతే రైతుల తరఫున సంఘర్షణ చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హెచ్చరించారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర ్యంలో కులగణనపై తీసుకున్న నిర్ణయం సంచలనమని,స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు గా అధికారంలో ఉండి కులగణన చేయలేదని, 1931లోనే బ్రిటిష్ ప్రభుత్వం కులగణన చేస్తే మళ్ళీ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు.కులగణన నిర్ణయం మా ద్వారానే వచ్చిందనడం సిగ్గుచేటని, ఇచ్చిన హామీలనే నెరవేర్చే పరిస్థితి లేద ని,సొంత పార్టీ నాయకులే తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగ ణనను ఒప్పుకోక ప్రతులను చించి వేశారని గుర్తు చేశారు.ప్రజల కోసం దేశంలో విప్లవాత్మక,సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం బిజెపికి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలే నెరవేర్చ లేదని, రైతులకు ఇస్తామన్న ధాన్యం డబ్బులు వారం లోపల ఇవ్వనట్లయితే వారి పక్ష సంఘర్షణ చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు గజబింకర్ చందు,ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,ఉపాధ్యక్షులు చొప్పదండి శ్రీనివాస్,దుమాలశ్రీకాంత్,మోర శ్రీహరి,గుడ్ల విష్ణుపాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య-కోరుట్ల



కోరుట్ల విలీన గ్రామం ఏకిన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తాము ఆ పాఠశాలలో చదివి 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శని వారం కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒక్క వేదికను ఏర్పాటు చేసుకొని అక్కడికి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 19 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్క సారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆత్మీయ సత్కారం చేసారు. ఉదయం నుండి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యా యులు కోకిల సత్యనారాయణ ,తో పాటు ఉపా ధ్యాయులు గంగ మోహన్ ,మాధవి ,సరస్వతి, మహమూద్, ప్రభాకర్, శ్రీని వాస్ ,ఖాసీం ,రాజేందర్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు రమ్య ,మమత, సిరి వెన్నెల, మంజుల ,స్రవంతి, రాణి, రాము ,వినోద్, రాకేష్ ,వినోద్, రాకేష్, రాజేష్ ,రవీందర్ ,జీవన్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,గంగ మహేష్,పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు అందచేత

సూర్య సెంటినరీ కాలనీ



సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూని యన్ (సిఐటియు) ఆర్జీ-3 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు ను ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కి వినతిపత్రం అందజేశారు. 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని , బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరణ, కాంట్రా క్టీకరణ చేయకూడదని, కమర్షియల్ మైనింగ్ రద్దు చేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో నడపాలని, సింగరేణికి కొత్త బ్లాకులు కేటాయించాలని, పెట్టుబడుల ఉపస ంహరణ ప్రక్రియ రద్దు చేయాలని, కోల్ ఇండియా నుంచి బొగ్గు పరిశ్రమ ను విడగొట్టే ఆలోచన మానుకోవాలని, గ్రాట్యూటీ 20 లక్షలు 01.01.2017 నుంచి వర్తింప చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ చేయకూడదని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, ఉపాధ్యక్షులు ఈ.కుమార్, ట్రెజరర్ ఏం.వెంకటేశ్వర్లు, సహాయక కార్యదర్శి కె. వేణుగోపాల్, బి.రాయమల్లు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం అందచేత

సూర్య సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ పుణ్యక్షేత్రంలో హనుమాన్ స్వాములకు శనివారం అన్నప్రసాదం అందజేశారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపెల్లి గ్రామానికి చెందిన వారు అన్నప్రసాదం అందచేశారు. అన్న ప్రసాదం అందజేసిన వారికి హనుమాన్ సేవ సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం అనంతరెడ్డి, గడ్డం దేవేంద్ర, గడ్డం అశోక్, గడ్డం శృతి, గడ్డం అతిథి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, చీర సత్యం, కొమ్ము కొమురయ్య, పొన్నం రాజు, దేవనూరి చంద్రమౌళి, చందర్, సుద్దాల మూర్తి, బుర్ర రాజు, రమేష్, చింతపండు మధు, చిర్ర హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం అభివృద్ధి కోసం వినతి

సూర్య కోరుట్ల ప్రతినిధి



క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి కనబ ర్చుతారని, అందుకే కోరుట్ల పట్టణంలో ని మినీ స్టేడియంలో వివిధ క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలని శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కు కోరుట్ల మండల వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు వ్యాయామ, ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు వినతి పత్రం అందజేశారు. క్రీడలకు పెద్దపీట వేసి అభివృద్ధి చేస్తే ఎంతో మంది క్రీడాకారులను మెరుగుపరచవచ్చని వారు తెలిపారు.

## పురుమల్లపై దాడిని ఖండించిన కరీంనగర్ కాంగ్రెస్ నేతలు

- ఘటనపై విచారణ కోరుతూ టీపీసీసీ అధ్యక్షునికి నివేదిక

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ అసెంబ్లీకి చెందిన కాంగ్రెస్ నాయకులు పురుమల్లపై జరిగిన దాడిపై తీవ్రంగా స్పందిం చారు. ఈ దాడి జరిగిన సమయ ంలో ఏం జరిగిందో టీపీసీసీ అధ్య క్షులు బొమ్మ మహేష్ కుమార్‌కి బాధిత నేతలు పూర్తి వివరాలు అందించారు. దీనిపై స్పందించిన బొమ్మ మహేష్ కుమార్ సానుకూలంగా స్పందించి, పార్టీ తరఫున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగ కుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు .ఈ నేపథ్యంలో, కరీంనగర్ ప్రాంత నాయకులు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటూ, అలాంటి చర్యలు ఏకంగా ప్రజా ప్రతినిధులపై జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధుల భద్రతకే ముప్పు ఏర్పడుతున్నప్పుడు, సాధారణ ప్రజలు భద్రతపై ఎంత భయాం దోళనలో ఉంటారో ఊహించవచ్చు అని వారు వ్యాఖ్యానించారు.

## రక్తదానం చేసిన రాయికల్ యువకుడు అశోక్

సూర్య రాయికల్



వరంగల్ లోని ఎంజిఎమ్ హాస్పిటల్‌లో ఒక రోగికి అత్యవసరంగా రక్తం అవసరమవగా, జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కుషనపెల్లి అశోక్ అనే యువకుడు రక్తదానం చేశాడు.యువకుడు రక్తదానం చేయడం వల్ల రోగి ప్రాణాలు కాపాడబడ్డాయి.ఈ సందర్భంగాఆసుపత్రి సిబ్బంది,రోగి కుటుంబ సభ్యులు అశోక్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## చదువుల్లో ప్రతి విద్యార్థి రాణించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి జీవన్‌కు సన్మానం

సూర్య వేములవాడ



పదవ తరగతి పరీక్షల్లో 585/600 మార్కులు సాధించిన వేములవాడ పట్టణానికి చెందిన కనికరపు జీవన్‌ను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన క్యాంపు కార్యాలయంలో బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూచదువుల్లో ప్రతి విద్యార్థి రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఉన్నారు.

# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

**-1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి -అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీనేనావత్ బలరాం నాయక్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ




లక్ష్యాలు సాధించాలని చైర్మన్ సూచించారు. ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు లో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వారి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని మరియు ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా మరియు నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ, డైరెక్టర్ (పీపీ మరియు పర్సనల్) కొప్పుల వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఐత మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం (మార్కెటింగ్) రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎం లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలు

**- కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలుగా నిలుస్తారని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జర్నలిస్టులను శాలువలతో సన్మానించి ప్రిన్స్, బుక్స్ అందజేశారు. తాహసిల్దార్ జగదీశ్వర్ స్వయంగా రచించిన బాలల కథల పుస్తకాలను జర్నలిస్టులకు అందజేశారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు మాట్లాడుతూ ఏ దేశంలో నైతే పత్రిక స్వేచ్ఛ ఉంటుందో ఆ దేశం ప్రజాస్వామ్యం పరిణవిల్లుతుందన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యం మానవహక్కులతో ముడిపడి ఉంటుందన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య పత్రికలు వారధిగా నిలుస్తాయన్నారు. పత్రికలు ఎంత స్వేచ్ఛగా పనిచేస్తే ఆ ప్రజాస్వామ్యం అంతా గొప్పగా పనిచేస్తుందన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు పత్రిక స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు రావి కోటేశ్వర్, ప్రధాన కార్యదర్శి సిద్ధం సదానందం, ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి బాలే శివ ప్రసాద్,వీరగోని రమేష్ గౌడ్, మేకల మల్లేష్ శ్రీమంతుల కొండాల్, మెట్టు మధుకర్, గాదర్ల వెంకట్రాజ్యం, జిలకర రమేష్, ముస్కు అశోక్, దేవేందర్, రాజేశ్వరరావు, అజయ్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలు పల్లె ప్రగతి రథ చక్రాలు

**- పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి**

**- ఎంఈఓ సిరిమల్ల మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలలు పల్లె ప్రాంతాలకు ప్రగతి రథ చక్రాల్లాంటివని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని కాల్వ శ్రీరాంపూర్ ఎంఈఓ సిరిమల్ల మహేష్ అన్నారు. పల్లెల్లో అజ్ఞానాన్ని పారదోలి విజ్ఞానాన్ని పంచుతూ వాటి అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. శనివారం ఆయన కూనారం వేసవి బడి కేంద్రాన్ని సందర్శించారు. పిల్లల్ని ప్రశ్నలు అడుగుతూ సమాధానాలు రాబట్టారు. పిల్లలతో పాటు నేల మీద కూర్చొని వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల కోసం ప్రతి ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని, పిల్లలకు నమ్మకంగా ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలు ఇటీవల వెలువడిన ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరచి మండలంలోనే టాపర్లుగా నిలవడం ఇందుకు చక్కని ఉదాహరణ అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా పిల్లల్ని తమ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదించాలని ఎంఈఓ మహేష్ కోరారు. ఇందులో వాలంటీర్, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివి.

**- యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సమాజంలో నిజాలను నిర్భయంగా రాయడంలో జర్నలిస్టులు సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ కాల్వ శ్రీరాంపూర్ మండల యూత్ అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ లు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోన్నాయిటెంకం శివరామకృష్ణ,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు రాత్రనకా పగలనకా 24 గంటలు పని చేస్తూ సమాజంలో జరిగే సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాయాలని,ఎక్కడో జరిగిన సమాచారాన్ని మన కళ్ల ముందు కనిపించే విధంగా జర్నలిస్టుల సేవలు ఉంటాయని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు మూల స్తంభాలుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సొన్నాయి టెంకం చంద్రమౌళి ,ప్రధాన కార్యదర్శి సిద్ధం సదానందం పటేల్. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రావి కోటేశ్వర్ లింగం, జిల్లా కార్యదర్శి బాలే శివ ప్రసాద్,వీరగోని రమేష్ గౌడ్, అనుముల అనంతరెడ్డి, శ్రీమంతుల కొండాల్ చారి,మేకల మల్లేష్ యాదవ్, మెట్టు మధుకర్,గాదర్ల వెంకటరాజ%శీ%, జిలకర రమేష్, మేడి దేవేందర్, ముస్కు అశోక్,వడ్లూరి రాజేశ్వరరావు, వోడ్నాల అజయ్. రామగళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుకంటి చందర్ దళితులకు క్షమాపణ చెప్పాలి

**- మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం**

**సూర్య-గోదావరిఖని:**




అంతర్గాం తహశీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ మొదటి నుంచి కుల అహంకారంతో వ్యవహరిస్తాడు అనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని, అలాంటి వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడానికి తప్పుగా ఎత్తి చూపించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దళితులకు క్షమాపణ చెప్పాలని రామగుండం మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చందర్ దళిత మహిళను ఓ అధికారి కించపరిచే విధంగా మాట్లాడితే ఆ అధికారికి వత్తాసు పలికి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. గతంలో ఇదే తహశీల్దార్ రామగుండం కు బదిలీపై వచ్చినప్పుడు కేవలం నెల రోజుల్లోనే అప్పుడున్న ఎమ్మెల్యే గా ఉన్న చందర్ ఎందుకు ఇక్కడి నుంచి పంపించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం తన సామాజిక వర్గానికి చెందిన అధికారి అనే ఒకే ఒక కారణంగా చందర్ రవీందర్ పటేల్ కు మద్దతు ఇవ్వడాన్ని దళితులు క్షమించరని హెచ్చరించారు. అధికారులతో పాటు కొంతమంది నాయకులు సైతం దళితులు అంటే చిన్న చూపుగా వ్యవహరించడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఉన్న తహశీల్దార్ ను తమ ఇంటి వద్ద ఉన్న మురికి కాలువలు సరిగ్గా లేవని, వాటిని పరిశీలించాలని తన భార్య కోరగా నేను ఎవరినో తెలుసా.. మీ కులం ఏంటో నాకు తెలుసు... అంటూ కులం పేరుతో దూషించడమే కాకుండా అందరి ముందు హేళన చేసి మాట్లాడడం తో తాము ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని రాజలింగం చెప్పారు. అనవసరంగా కాంగ్రెస్ పార్టీపై, తమ నాయకుడు, శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పై అనవసరపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాజలింగం ఇచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, మడ్డి తిరుపతి గౌడ్, కాంపెల్లి సంతోష్, స్వామి, నాగరాజు, రాములు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివరహా స్వామి దేవాలయంలో లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రత్యేక పూజలు



**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం కేంద్రం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ ఆదివరాహస్వామి ని లయన్స్ క్లబ్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.




# కవ్వంపల్లి అధికారిక కార్యక్రమమా కాంగ్రెస్ పార్టీ సమావేశమా

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి - ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో సభావేదికపై కాంగ్రెస్ నాయకులేందుకు**

**సూర్య, ఇల్లంతకుంట.**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారిక కార్యక్రమమా కాంగ్రెస్ పార్టీ సమావేశామా ప్రజలకు చెప్పాలని మండల బి ఆర్ ఏస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం రోజున నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పై కార్యక్రమంలో సభా వేదిక పై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే,జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కూర్చోవడం ఏమిటని, ఇది ఎమ్మెల్యే అధికారికా కార్యక్రమమా లేకుంటే కాంగ్రెస్ పార్టీ సమావేశమా దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు



ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎప్పుడూ అమలు చేస్తుందో ఎమ్మెల్యే గారు చెప్పడం లేదని, ఆసరా పెన్షన్ల పెంపు లేదు, 500ల గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రావడం లేదు, కొత్త పెన్షన్లు లేవు, రైతు కూలీలకు ఇస్తామన్న 12000 లు వంటి హామీలు ఎక్కడపోయాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసమే అడ్డగోలు హామీలు ఇచ్చిందని,తీరా అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు.రైతు ఋణమాఫీ చేస్తామని చెప్పిన మాట ఇప్పటి వరకు పూర్తి చేయలేదని,గత యాసంగి సీజన్ నుంచి ఇప్పటి వరకు ఐదు నెలలుగా రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వడం లేదన్నారు. మరో 20 రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అయ్యి రైతులు వరినార్లు పోసుకునే సమయం వచ్చిందని ఇంకెన్నడు రైతులకు రైతుబంధు డబ్బులు వేస్తారని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పలుగా పేరుకుపోయిందని లారీలు రాకపోగా,ధాన్యం తూకం వేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న కూడా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు చీమకుట్టినట్లైన లేదని దుయ్యబట్టారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎండి సాదుల్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, దమ్మని మధు, పలు గ్రామాల నాయకులు వున్నారు.

## రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా మురళి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా కొత్తూరా మురళి శనివారం విధులలో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ ఆశిష్ నాగపూర్ బ్యాంకుకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో వైజాగ్ నుండి మురళి బదిలీపై వచ్చారు.

## కోరుట్ల నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు సన్మానం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



సామాన్యులకు అండగా కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఉండాలని ,ప్రజలకు న్యాయవ్యవస్థ కు తగిన న్యాయం చెయ్యాలని నూతన అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, కార్యదర్శి కొంపెల్లి సురేష్ లను, కార్యవర్గ సభ్యులను స్వేచ్ఛ సామాజిక సంస్థ పక్షాన ఘనంగా సన్మానించారు.శనివారం కోరుట్ల పట్టణంలోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో స్వేచ్ఛ సాహిత్య సామాజిక సంస్థ అధ్యక్షులు రాస భూమయ్య అధ్యక్షతన జరిగిన అత్మీయ అభినందన సభలో పాల్గొన్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ వృత్తి పట్ల ప్రగాఢ విశ్వాసంతో ముందుకు వెల్లుతారని, దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగంలో కల్పించిన హక్కుల ప్రకారం కోర్టులో న్యాయం జరగలంటే లాయర్ల దే కీలక పాత్ర అన్నారు. కోరుట్లలో నిర్మాణం అవుతున్న కోర్ట్ సొంత భవనాన్ని తొందరలో అందుబాటులోకి తేవాలని నూతన కమిటీని కోరారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు చెన్న విశ్వనాథం, వొటారికారి శ్రీనివాస్,బద్ది నర్సయ్య, కడకుంట్ల సదాశివ్, గొనె సదానందం, పషియెద్దిన్, నాగనిర్మల, రాసబత్తుల రాజశేఖర్ సంస్థ నాయకులు రుద్ర నాగరాజు,రాస గౌతం, శ్యామ్ సుందర్, భూపెల్లి నగేష్, ముల్క ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా వెంటాడుతాం

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలు పరిచారో చెప్పాలని బి ఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆరు గ్యారంటీలు అమలు కాకపోవడం చాలా దురదృష్టకరమని,వృద్ధులకు, వితంతులకు,18 సంవత్సరాలు నిండిన యువతులకు ఇచ్చిన హామీలు ఏమైనాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని,మొన్న జరిగిన రజతోత్సవ సభను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని, కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గ్రామీగా నిలిపిన వ్యక్తి అని కొనియా డారు. పనికిమాలిన కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదని హితవు పలికారు.ఆరు గ్యారంటీలు అమలాయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టే ప్రసక్తే లేదని వారు హెచ్చరిం చారు.ఈ కార్యక్ర మంలో మట్టే శ్రీనివాస్,ముగ్ధం అనిల్,గాజుల మహేష్,షైక్ అప్రోచ్, కొండి నవీన్,రాజు,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాన్ని-అభినందించిన జన విజ్ఞాన వేదిక

**సూర్య బోయినపల్లి**



2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు-568 సాధించిన విద్యార్థి పోతుగంటి మణికంఠ ను జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాలువాతో నగదు పారితోషికంతో ఘనంగా సన్మానించడం జరిగింది. అంతేకాకుండా అత్యంత నిరుపేద విద్యార్థిని చేరదీసి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరదాక ఉచిత విద్య, భోజన సౌకర్యం కల్పించి మట్టిలో మాణిక్యాన్ని తయారు చేయడానికి కృషి చేసినటువంటి రంగినేని ట్రస్ట్ రంగినేని మోహన్ రావు ట్రస్ట్ లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులందరినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ సి. రామరాజు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు సంపతి రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ద్యావనపెల్లి శ్రీహరి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు

**.సూర్య బోయినపల్లి**




మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 3వ రోజున " స్వచ్ఛతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వాలంటీర్లు పారిశుధ్య పనుల్లో పాల్గొని గ్రామ పరిసరాలను శుభ్రపరిచి, గ్రామస్తులకు స్వచ్ఛతా ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా.మాధవి , డా.అరుణ్ బాబు , సహాయక అధ్యాపకులు డా.ప్రియదర్శిని, డా.సతీష్ , విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపేల నినాదాలతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు , ఓటు గొప్పతనము తెలియచేస్తు ప్రజలను తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామస్తుల ముందు విద్యార్థులు " వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు (AI) యొక్క ప్రాధాన్యత " పైన నాటకం ప్రదర్శించారు .

## మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక చేయూత

**- మూడు కుటుంబాలకు 25 వేల చొప్పున సాయం**

**02 సూర్య రాజన్న సిరిసిల్ల.**



అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు కలెక్టర్ ఆర్థిక చేయూత అందించారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో తాము ఇబ్బంది పడుతున్నామని, తమను ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తంగళ్ళపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లవ్వ, కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట కళావతి, వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన సింగం నర్సయ్య విన్నవించారు. ఆయా కుటుంబాల స్థితిగతులు చూసి చలించిన కలెక్టర్,వెంటనే ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో ఆయా కుటుంబాల బాధ్యులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. వారంలోగానే తమకు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు ఆయా కుటుంబాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో

## నీట్ పరీక్ష కొరకు పటిష్ట బందోబస్తు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ఆలం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నేడు ఆదివారం కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న నీట్ పరీక్ష కొరకు పటిష్ట బందోబస్తుతో పాటు ట్రాఫిక్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (NEET (UG)) 04-05-2025న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ , కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఈ పరీక్ష క్రింద తెలిపిన 07 కేంద్రాలను నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ 07 పరీక్ష కేంద్రాలలో మొత్తం 2,975 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించడానికి కరీంనగర్ కమిషనరేట్ నుండి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయబడ్డాయని పోలీసు కమీషనర్ తెలిపారు. దాదాపు 150 మంది పోలీసు అధికారులను ఈ బందోబస్తు కొరకు కేటాయించామన్నారు. ఏసీపీ మాధవి ని ఈ పరీక్షకు నోడల్ అధికారిగా నియమించామన్నారు. ఫ్రిస్కింగ్ బృందాలు, పెట్రోలింగ్ , ప్రశ్నపత్రాలకు సాయుధ ఎస్కార్ట్, రిసెప్షన్ సెంటర్ వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ మొదలగు బందోబస్తు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశామని పోలీస్ కమీషనర్ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు శాఖ తరుపున అవసరమైన అన్ని పటిష్ట చర్యలు చేపట్టామని పోలీసు కమీషనర్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని కోరారు.

## బాధితకుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు జువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం ఐలాపూ ర్ గ్రామానికి చెందిన ఇరు వురు ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జువ్వడి కృష్ణారావు ఈరోజు గ్రామంలో మృతుల కుటుంబీకులను పరామర్శించారు, గ్రామానికి చెందిన బెజ్జారపు శ్రీనివాస్ చెప్యా ల నరేష్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుల స్వగృహాలలో ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ. ఏలేటి పుల్లారెడ్డి, బెజ్జారపు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.